
# విధి విలాసం



★

* రచన : శ్రీ రాయప్రోలు వామనమూర్తి *

ఇప్పటికి ఉదయం పదకొండు గంటలు కావస్తోంది. ఎండ తీక్షణంగావుంది. ఉదయం ఎనిమిది గంటల నుండి ఆ పేటలో తనకు కావలసిన ప్రకాశరావుగారుండేయిల్లు వెతకడం ప్రారంభించాడు శంకరం. ఏమండీ, అంటూ ఒకయింటి గుమ్మంలో అడుగుపెట్టి పిలచాడు. ఓ యాభై సంవత్సరాల వయస్సుగల ముసలావిడ వీధి గుమ్మంకేసివస్తూ, ఏంబాబు అంటూ పలకరించింది.

ఏంలేదండి, ఆర్యా. ప్రకాశరావుగారనే యిన్‌కంటేక్స్ ఆఫీసరుగారు కానేయున్నారా అంటూ ఆయన సంగతి చెప్పబోతున్నాడు. యీ యింటిలో అద్దెకు అనగానే ఆవిడ యిల్లు అద్దెకు అడుగుచున్నాడనుకొని, రాబాబూ లోపలికిరా చూపెడతానంటూ అనగానే అమ్మయ్యా, టక్కున యిల్లుపట్టేసుకొన్నానంటూ ఎంతో సంతోషంతో లోపలకు అడుగులువేయ సాగాడు శంకరం.

పెద్దయిల్లు కావడంవల్ల చాలమంది అద్దెకున్నారు. పిల్లాజెల్లతో యిల్లంతా కీసురుబాసురుగావుంది నడుస్తూ నడుస్తూ ముసలావిడ ఆగిపోయింది. శంకరంకూడా నడుస్తున్నవాడల్లా టక్కున ఆగిపోయాడు. 'ఇదిగో. యిది పెద్దగది, యిది చిన్నగది. అదిగో నుయ్యి, యిదిగో బాతురూము. కరంటుతో యాభైరూపాయలు' అంటూ చెప్పబోతుండగా శంకరానికి అంతా అర్ధమైంది. అదికాదండి మామ్మగారు ప్రకాశరావుగారనే ఆయన యీ యింటిలో అద్దెకున్నారాయంటూ అడుగుచున్నాకాని యిల్లు అద్దెకు కాదండి అంటూ కాస్త గట్టిగా చెప్పాడు.

అయ్యో బాబు అదా? యిల్లు అద్దెకనుకొన్నాను. ముసలిదాన్ని చెవ్రలు సరిగా వినపడవు. ఆ పేరుగలాయన యీ యింటిలో లేదు. బాబు ఏమి అనుకోకు అనగానే శంకరం ఎలాగోవచ్చి వీధిలోపడ్డాడు. మరో యింటికి వెళ్ళాడు. ఏమండి ప్రకాశంరావుగారనే ఆయన యీ యింటిలో అద్దెకుగానేవున్నారా అండి అంటూ వీధిలో నిలుచున్న ఒకావిడను అడిగాడు. క్రిందవాటాలో ఆ పేరుగలవారు ఎవరూలేరు బాబూ అంటూ కొట్లోనుంచి మేడమీదకువున్న మెట్ల దారి చూపించింది.

పై వాటాలో వున్నారనుకొని గబగబా రెండేసి మెట్లు దాటుకుంటూ ఎక్కాడు. అక్కడాచుక్కయెదురయింది. శంకరానికి అలా ఎక్కిన గుమ్మం ఎక్కకుండా సగానికిపైగా వాకబు చేసాడు. అయినా ఫలితం శూన్యమయింది. మరో యింటికి వెళ్ళి సంగతంతా చెప్పాడు. అతను చెప్పింది సరిగా వాళ్ళకు అర్ధంగాక ఏమండి యింటి నెంబరైనా ఆదేనండి సరిగా గుర్తురావటంలేదు. ఆ వుత్తరం మరచిపోయివచ్చాను. ఆ పేరుగలవారు యిక్కడ ఎవరైనా వున్నారాయండి అంటూ వినయంగా అడిగాడు శంకరం.

ఆ! ఆ! లేకేం, బోలెడుమంది ఆ పేరుగలవాళ్ళు వుంటారు. "ఊరూ పేరూ చెప్పకుండా, మా వూరికటికెక్కటియ్యండనియడిగితే ఏవూరుకిస్తాడయ్యా, సరియైన పేరు, నెంబరు, యింటివారి పేరు లేకుండా అడిగితే ఏం తెలుస్తుంది" అంటూ లోపలినుంచి వాఖ్యానిందో నాగరికత వనిత.

ఇక లాభంలేదు. కనుక్కోవడం పట్నాలలో మరిగాడవ. దాంట్లోను యీ విశాఖపట్నంలాంటి వూళ్ళోమరీను పక్కపక్క వాటాలవాళ్ళు తెల్లవారితే ఒకరింటికిఒకరు వెళ్ళడం, పిచ్చాపాటికొట్టడం. ఏమండి ఫలానావారు వున్నారాయని తీరా అడిగితే మాకు

## కావలెను

మా ఫ్యాక్టరీలో తయారైన జంకాళాలు, మరియు బెడ్ షీట్లు ప్రద్ధిచెందినది. వాడిన ప్రతివారూ మెచ్చుకుంటున్నారు. వీటికి ప్రతినిధిగానున్నవారు మంచి లాభము పొందుతున్నారు.

ఎల్ ఐ.సి. ఏజెంట్లు, రిటైరయిన గవర్నమెంటు పనివారినుంచి, తమ విరామకాలమును వృధాచేయక మా బెడ్ షీట్లు, జంకాళాలకు ప్రతినిధిగావుండి మంచి లాభము పొందుటకు ధరకాస్తులు కోరబడుచున్నాము.

వివరములకు :

**SRI PASUPATHI INDUSTRIALS**

P. B. No. 48 BHAVANI - 638301


తెలియదండి అంటారు. అంతా వాకబుచేస్తే వాళ్ళ పక్కింటి గుమ్మమే యిలా వుంటాయి పట్నవాసంవాళ్ళ ముచ్చట్లు అనుకొని యిక తిన్నగా లాడ్జింగుకుపోవడం మంచిదనుకొన్నాడు శంకరం. ఒక నిట్టూర్పు విడచి ఆ భుజాన్నయున్న బేగు యీ భుజానికి తగిలించుకొని ముఖానికిపట్టిన చెమటను తుడుచుకుంటూ గబగబ ముందుకు ప్రయాణం సాగించాడు.

♦ ♦ ♦


ఆవును తనకా యీవూరు క్రొత. ఎప్పుడో పది సంవత్సరాలక్రితం ఏదో పెళ్ళికి అమ్మ, నాన్నగారితో బయలుదేరివచ్చాను. అప్పటికి యిప్పటికి చాల మారిపోయింది. నిన్నటికీ యివాల్టికే యెంతో మార్పు వస్తున్నపుడు పది సంవత్సరాలకు యింతమార్పు వచ్చిందంటే రాదూ అనుకొన్నాడు శంకరం మనసులో— యిప్పుడైనా ఇంటర్వ్యూవుంది కాబట్టి రావలసివచ్చింది కాని యీవూరు తీరుబడిగా చూడ్డానికి రాలేదుతను. అదైనా ఆమధ్య అనుకోకుండా ప్రకాశరావుగారు కనిపించడం ఏమోయ్ శంకరం కులాసాసా గావున్నావా అంటూ పిలచేసరికి ఎవరా అని వెనక్కుతిరిగాను. తీరా ఆయన నమస్కారమండి అంటూ నమస్కరించాను.

ఇప్పుడు నువ్వేంచేస్తున్నావేమిటి అంటూ కుశల ప్రశ్నలవర్షం కురిపించారు. బి. ఎ. ప్యాసయ్యేను. ఎంప్లాయిమెంటాఫీసులోని వుద్యోగ లిస్టులో పేరు నమోదుచేయించాను సార్, అంటూ సంగతంతా


Phone : Office : 22168 Resi. : 32518 Grams : "PALASIRAMA"


**"SVF"** ఎలెక్ట్రికల్ మోటారులు **"SVF"** సెంట్రిఫ్యూగల్ పంపులు.

స్లైడ్ రీల్సు మరియు **W-I** స్ప్లిట్ పుల్లీస్.




మీ వ్యవసాయానికి కావలసిన నీళ్ళను.

అతి సులువుగా సరఫరా చేయగలదు.



వివరములకు :

Sri Venkatesa Foundry
9-152, Patel Road,
COIMBATORE-641 009

Sales Branch :
Sri Venkatesa Foundry
12-A, Thambu Chetty Street,
MADRAS-600 001.

చెప్పాను. నేను విశాఖపట్నంలో యిన్‌కంటేక్స్ ఆఫీసరుగా వుంటున్నాను. ఇంటర్వ్యూకు కాల్ వస్తే నాకు కనిపించు అంటు తన అడ్రసుతో కాగితం యిచ్చారుకూడాను—ఇంటర్వ్యూ వస్తుందని నమ్మకం ఏమిటి! ఆ అడ్రసు కాగితం ఎడంచేత్తో ఎక్కడో పెట్టి మరచిపోయాను. తీరా యిప్పుడు ఇంటర్వ్యూ వచ్చింది. అప్పుడు ఆయన వ్రాసియిచ్చిన అడ్రసులోని ముక్కలలో జ్ఞాపకం ఉన్నంతవరకు యిప్పటివరకు అడిగాను. ఇంక లాభంలేదు. ఇలవేల్పు దేవుడైన వెంకట్రమణమూర్తి నిలువెత్తు ఫోటోకి అమ్మా, నాన్నా నమస్కారం పెట్టించారుకూడాను.

నాన్నగారు, అమ్మా వెళ్ళివస్తానంటే, క్షేమంగా వెళ్ళి లాభంగా రానాయనా అన్నారు. నాన్నగారు, నీవు ఇంటర్వ్యూలో నెగ్గాలని వెంకట్రమణమూర్తి ముడుపుకూడా కట్టేను. నీకు తొలిగావచ్చిన జీతంలో స్వామికి ఐదు రూపాయలు పంపుతానని మొక్కాను బాబు అంది అమ్మ. నేను వచ్చేటప్పుడు అమ్మ ఎదురుకూడా వచ్చింది, అమ్మ యెదురు, తుమ్ము చాల మంచిదట. నాన్నగారికి, తాతయ్యకు ఎప్పుడూ తనే యెదురువెళ్ళే దానినని అమ్మ అంటు వుంటుంది.

మరి యీవేళ అమ్మే ఎదురువచ్చింది కదా? మరి ప్రకాశరావుగారి యిల్లు ఎందుకు కనుక్కోలేకపోయాను—పోనీ అడ్రసు సరిగా తెలియదనుకుందాం? ఎదురు వచ్చినవాళ్ళ శకునం మంచిదైతే ఏమోయ్ శంకరం, ఎప్పుడు వచ్చావు, ఏం సంగతులు అంటు ఆయనేవచ్చి పలుకరించకూడదా? నాకు ఇంటర్వ్యూ అదీ ఏదిలేదు కాని, అమ్మ అప్పుడే నిజంగా నాకు ఉద్యోగంవచ్చి మొదటి జీతం అందినట్లు దాంట్లో అయిదు రూపాయలు వెంకటరమణమూర్తికి మనియార్డరంది. ఏమిటో యీ పగటి కలలు అనుకుంటు ఎండ ఎక్కువగావుండటంతో అడుగులు తొందరతొందరగా వేసుకుంటు ముందుకు నడువసాగాడు శంకరం.

♦ ♦ ♦

ఒరేయ్ శంకూ, శంకూ అన్న పిలుపు నిశ్శబ్దాన్ని చీల్చుకొంటూవచ్చి చెవులకు తగలగానే పది గజాలు ముందుకుపోయిన శంకరం టక్కున బ్రేకువేసినట్లు ఆగిపోయాడు. ఎవరు చెప్మా నన్ను అలా పిలచింది. ఆసలు ఈ నాపేరు యిక్కడ ఎవరికి తెలుసు. నన్నే పిలచేరనుకునేది వట్టి నాభ్రమ. ఎవరో నాపేరులాంటి పేరుగల వాళ్ళు యిక్కడ వుండివుండాలి. ముద్దుగా శంకూ అని పిలచియుండాల అని తన్నుతానే సముదాయించుకొని అడుగు ముందుకువేయబోయాడు శంకరం.

ఒరేయ్! శంకరం నిన్నేరా! అంటూ అరుగుమీద నుంచి వొంగుని చేయువూపి పిలుస్తున్న ఓ దాడీవాలా కనిపించాడు. నిన్నేరా అన్నమాట శంకరం చెవిలో పడేసరికి కాశీలో తనకు, తన శిష్యులకు అన్నందొరకనప్పుడు నట్టనడి వీధిలో భిక్షాపాత్ర పగులగొట్టి కాశీని శపించుదామనుకొన్న వ్యాసునికి ప్రత్యక్షమైన అన్నపూర్ణలా ఆ వీధిలో ఆ దాడీవాలా కనిపించాడు. రమ్మని పిలచే ఆ సౌంజ్ఞ వడగాల్పుకి పడిపోయినవానికి తాళవృందంతో విసరి సేద తీర్చినంత ఆనందాన్ని పొంది గబగబవచ్చి ఆ గుమ్మం మెట్లు ఎక్కి అరుగుమీదకు వెళ్ళాడు.

అప్పటికే పదిమంది పిల్లలువరకూ కూర్చుని చదువుకుంటున్నారు. వాళ్ళమధ్య ఓ కుర్చీ ఆ కుర్చీమీద

ఎల్లప్పుడూ . . .
నా
తా
సిల్వర్ స్టార్
ందము
బనియన్లనే ఉపయోగించ ్నరు.
: తయారించువారు ne: 11
Silver Star Ho
No. 18-B, Uni M (N. A. Dt.)
TIRUPU

కాలుచేయిలేని యిందాక తనకు పిలచిన దాడీవాలా వున్నాడు తను యింతకుముందే రెండుసార్లు యీ యింటి దగ్గరనుంచే వెళ్ళాడు. అప్పటికే పిల్లలు ఏదో చదువు కుంటున్నారు. ఏదో ప్రయివేటు బడి అని తను అటు చూడలేదు సరిగా? ఎవరు యీయన చెప్మా? ఏమండి మీరేనా నన్ను పిలచేరు అంటు వినయంగా అడిగాడు శంకరం.

కుర్చీలో కూర్చున్న దాడీవాలా అంతా కనిపెడు తున్నాడు. దగ్గరకువచ్చినా తనను యింకా గుర్తుపట్ట లేకపోయాడని పూర్తిగా తేలిపోయింది. అయినా ఏం గుర్తువుంటుంది పది సంవత్సరాలకు యిప్పటికి కానీ తనైనా అప్పటి మనిషి కాదు. అప్పడు రెండు కాళ్ళు, రెండు చేతులు వున్న మనిషిని. యిప్పుడు ఒక కాలు, ఒక చేయి వున్నవాడిని.

ఏంరా! యింకా గుర్తుకురాలేదా? అంటూ హాస్య ధోరణిలో చిరునవ్వుతో పలుకరించాడు ఆ దాడీవాలా. ఆమాట, ధ్వని, చిరునవ్వు పది సంవత్సరాలు శంక రాన్ని వెనుకకు తోసాయి. ఆ చిరునవ్వు తను బాగా చూసిందే. మాట విన్నదే తడవుగా నువ్వు మూ—మూ... కదూ అంటు తడబడే మాటలతో దాడీవాలా వేపు చూచాడు శంకరం.

అవునవును, నేనేరా మూర్తిని. నీ సత్యమూర్తిని అమ్మయ్య యిప్పటికైనా గుర్తుకువచ్చింది. చాల్లేరా బాబూ మూర్తి అంటు ఒక్కసారికే కలం చేసుకొని బావురుమన్నాడు. ఆ ఆలింగనంతో మాతృప్రేమలోని ఆనందం పొందినంత ఆనందాన్ని పొందాడు శంకరం. బటబట కన్నీటిబొట్లు పడుతుంటే ఏమిటిరా శంకరం చిన్న పిల్లాడిలా ఆ కన్నీళ్ళునీవును. లేలే అంటు లేవ దీసాడు శంకరాన్ని మూర్తి.

♦ ♦ ♦

మూర్తి వాళ్ళు తన వూరు వచ్చేటప్పటికి తను ఐదవ తరగతి పూర్తిచేసాడు. మూర్తి వాళ్ళ వూళ్ళో హై స్కూలు లేకపోవడంతో అక్కడికి ఐదారు మైళ్ళ దూరంలోవున్న హైస్కూలులో మూర్తిని చదివిస్తూ యుండేవారు. ప్రతిరోజు రానుపోవడంవల్ల ఓసారి ఆరవ తరగతి తప్పింది. మళ్ళీ ఏడవ తరగతిలో తప్పడం

(తరువాయి 79వ పేజీలో)

(26వ పేజీ తరువాయి)

ఉద్యోగంకోసం ప్రయత్నించడం మొదలుపెట్టాను, ఉద్యోగాన్వేషనలో కూడా నాకు దురదృష్టమే ఎదు రైంది, అయినా ఈకాలములో ఉద్యోగం దొరకడ మంటే మాటలా! ధరకాస్తులు పంపెదానికికూడా డబ్బు దొరికేదు కాదు. రోజులు భారంగా గడు స్తున్నాయి, ఉద్యోగ ప్రయత్నం మానుకున్నాను, ఇంటిగడవటం ఎలాగో తోచక చివరికి పట్నంలో ఓ బట్టల షాపులో గుమాస్తాగా చేరాను. కుటుంబాన్ని కూడా అక్కడికి మార్చాను.

ఆ గుమాస్తా ఉద్యోగంలో వచ్చే జీతము మా కుటుం బానికి అందరికీ సరిపోయేదికాదు, కన్నతల్లిని కట్టుకున్న భార్యను పోషించడానికే కష్టమవుతున్నది, తమ్ముడికి ఏమీ పంపడంలేదు, అప్పుడప్పుడు వాడి చదువు ఎలా సాగుతుందో అని బాధపడడం తప్ప వేరే ఏమీ చేయలేకపోతున్నాను. ఈమధ్య అమ్మ ఆరోగ్యము కూడా బాగుండడము లేదు, మందులకు డబ్బులులేవు, రోజులు అతిభారంగా యాంత్రికంగా గడుస్తున్నాయి.

ఒకప్పుడో మాదిరిగా బ్రతికిన మా కుటుంబము ఈరోజు ఈస్థితికి దిగజారడానికి కారణం ఎవరు! నందనవనంలా విర్రి విరియాల్సిన మా జీవితాలు ఇలా ముళ్ళబాటలో పయనింపడానికి నేరం చేసిందెవరు! నేరం ఎవరిది!

★

## గమనిక

ఇదే సంచికలో 36 వ పేజీలో ప్రచురింప బడిన " గురజాడ అప్పారావుగారి కన్యాశుల్కం ఒక పరిశీలన " రచయిత పేరు శ్రీ వి. కుటుంబ రావు (ప్రవీణ్ సుశ్రీ) వై. ఎం. ఆఫీసు, కాజీపేట. పొరపాటున, రచయిత పేరు రచనతోపాటు ముద్రణమువలేదు గాన పాఠకులు గమనించ ప్రార్థన.

—సంపాదకుడు.

(76వ పేజీ తరువాయి)

వల్ల మూర్తి నాన్నగారు పట్నానికి దగ్గరగాయున్న వూరికి బదలీ చేయించుకున్నారు.

వారికి తమ యింటిప్రక్కనే యిల్లు అద్దెకు దొరకడంతో యీ కుటుంబీకులు, ఆ కుటుంబీకులు కలసిన వేళ మంచిది కావడంవల్లనో మాయిద్దరు కుటుంబాలూ వాళ్ళంబడే కుటుంబంగా వుండేవాళ్ళం. మూర్తివాళ్ళ అమ్మగారిని దొడ్డమ్మగారు అంటు పిలుస్తూండేవాడిని.


మళ్ళీ ఒకసారి తప్పడంతో మూర్తి, తను ఒక క్లాసు అయ్యారు. మూర్తి గాడిది అంతా అవునంటే తాను కాదనే రకం. మంచిచెడ్డల్లోను, శకునాల్లోను కృష్ణమూర్తిగారిదే ప్రథమ తాంబూలం. ఆయనవాటిల్లో ఎంత చాదస్తుడో మూర్తిగాడు అంత వ్యతిరేకి వాటిని పట్టించుకొనేవాడు కాదు. ఏమైనా మొదటి సంవత్సరంలోనే తను మూర్తి ఎస్.ఎస్.ఎల్.సి. ప్యాసయ్యారు. ఆ ఆనందంతో మరో విచారం కలిగింది. కృష్ణమూర్తిగారిని అంటే మూర్తి వాళ్ళ నాన్నగారికి అవూరునుంచి మరోచోటికి ట్రాన్స్ఫరయింది వాళ్ళు వెళ్ళేనాడు యింటిల్లిపాదిబంధువులు తమనుంచి దూరమవుచున్నట్లుగా బాధపడ్డారు.

అందులోను ఆవునుంచివేరుచేయబడ్డలేతదూడలా తను మరీ బాధపడ్డాడు. ఒక నెల్లాళ్ళవరకు ఆ బాధనుంచి తను తేరుకోలేకపోయాడు కూడాను, మళ్ళీ యిప్పుడు మూర్తిని చూసేవరకు ఒకరి సంగతి ఒకరికి తెలియనే తెలియదు అనుకుంటు గతాన్ని ఓసారి తలుచుకు ప్రక్కనేవున్న బల్లమీద కూర్చున్నాడు శంకరం.

ఓరేయి ముందు లోపలికి పద, మీ వదినా పిల్లలూ ఉన్నారు, ఎప్పుడు వచ్చావో ఏమిటో మొహం కందగడ్డలా అయిపోయింది, స్నానంచేద్దువుగాని అంటు గబగబ కుర్రాళ్ళకి యివ్వవలసిన హోంవర్కు యిచ్చేసి అరగంట ముందుగా వదలేసేడు. మూర్తి, రెండు చేతులక్రింద హేండిల్సు సరిగా పెట్టుకొనకుంటు మెల్లగా లోపలికి నడిచాడు. మూర్తిని అనుసరించి శంకరం లోపలకి వెళ్ళాడు. ఇద్దరూ ఓమంచంమీద కూర్చున్నారు. లక్ష్మి, లక్ష్మి అంటు పిలచేడు మూర్తి, ఆ! ఆ! వస్తున్నానండి అంటు గబగబ చేతులు తుడుచుకుంటు గదిలోకివస్తు ఎవరో క్రొత్త వ్యక్తి వుండడంచూసి ప్రక్కకు తప్పుకుంది, అలా ప్రక్కకు వెళ్ళిపోతా వేమిటి? వీడెవడనుకున్నావు అంటున్న భర్త మాటలనుబట్టి దగ్గరబంధువే అనుకొని నాలుగడుగులు ముందుకు వేసివచ్చింది.

అదిగో ఆవిడ మీవదిన అంటు లక్ష్మిని పరిచయం చేసాడు మూర్తి, తనకన్న చిన్నో పెద్దో తెలియదుగాని వదినకువున్న అర్హతనుబట్టి నమస్కారమండి వదినగారు అన్నాడు శంకరం. అప్పుడప్పుడు చెపుతుంటానుకదూ? మా తమ్ముడు శంకు ఉన్నాడని ఆ శంకుగాడే వీడు అంటు శంకరాన్ని లక్ష్మికి పరిచయంచేసాడు మూర్తి, స్నానం ముగించుకొనివచ్చి, తల దువ్వుకొని కుర్చీలో కూర్చున్నాడు శంకరం. నాన్నా నాన్నా అంటు ఓ యెనిమిదేళ్ళ అమ్మాయి ఓ రెండేళ్ళ కుర్రాడిని చంకన బెట్టుకొనివచ్చింది, చూడు నాన్న అంటు ఓ అయిదేళ్ళ

మీ... మనోల్లాసమునకు




మెర్రి బనియన్లనే
ధరించండి
రాయలసీమ తప్ప ఆంధ్రప్రదేశానికి సోల్ ఏజెంట్లు
త్రినాధా ఏజెన్సీస్ - తెనాలి.
— వివరాలకు —
MERRY KNITTING CO.
TIRUPUR - 638604.

వ్రాడు అక్కమీద ఫిర్యాదు చేసుకుంటువచ్చాడు. యిద్దరు చెప్పింది శ్రద్ధగా విన్నాడు మూర్తి, చంటివాడిని ఎత్తుకొని ముద్దులాడి చూడు బేబీ నువ్వు కొంచెం పెద్ద దానివి, తమ్ముడినిలా ఏడిపించవచ్చునా అంటు యిద్దర్ని దగ్గరకు తీసుకుని రాజీపరచేడు మూర్తి, అక్కాతమ్ముళ్ళ ఫిర్యాదులు, మూర్తి బుజ్జగింపు ఓ కంట చూస్తూనేయున్నాడు శంకరం.

ఓరేయి శంకూ యిది మా పెద పిల్లరా బేబి వాడు మా పెద్ద పిల్లాడు శ్రీను, వీడు చంటివాడు విజయ్ అంటు ఒక్కొక్కరినే పరిచయంచేసాడు మూర్తి, ఆయన ఎవరండి నాన్నగారు అంటు ఓసారి శంకరం వేపుచూసి మూర్తిని అడిగింది బేబి. ఆయన నీకు, పెద్ద తమ్ముడికి చిన్నతమ్ముడికి బాబయ్య అవుతాడు. బాబయ్యగారు నమస్కారం అంది బేబి, గుడ్ మార్నింగ్ బాబయ్యగారు అన్నాడు శ్రీను, వచ్చేరానిమాటలతో ఏదో చెప్పబోయాడు శ్రీను.

లక్ష్మి పిలవగానే అందరూ భోజనాలకు వెళ్ళారు, వంటకాలు బాగున్నాయో లేవో మరదిగారు అంటు సాంబారు వడ్డిస్తు అడిగింది లక్ష్మి ఆ! ఆ! వంటకాల కేమండి బ్రహ్మాండంగావున్నాయి. బాగుండబట్టిగా సాంబారు మళ్ళీ రెండోసారి కావాలనంటున్నాను, ఆనాడు ఎవరో నలుడు, భీముడి వంటకాలకి మెచ్చి నల భీమపాకం అని చెప్పారుకాని, నేడు అయితే నేను మావదినగారి వంట కాలకి ఆ పేరు యిచ్చియుండేవాడిని అంటు ఛలోక్తులు ఒకరిమీదఒకరు విసురుకుంటు భోజనాలు ముగించారు.


ఓరేయి మూర్తి అసలు యేంజగిందేమిటి నీకు యీ వికృతి రూపం ఎలా కలిగింది, నిన్ను చూసిన దగ్గర నుండి నా మనసంతా బాధతో నిండిపోయింది, మతి కూడాపోతుందా అనిపిస్తోందికూడాను.

విను శంకూ విను, అంతా ఏడు సంవత్సరాలక్రితం జరిగింది. అంటే ఈ బేబీ రోజులపురిట్లో ఉన్నప్పుడన్నమాట. మీ వదిన్ని పురిటికని తీసుకువెళ్ళారు, ఎప్పటికప్పుడు మా క్షేమ సమాచారాలు వాళ్ళకి, వాళ్ళ క్షేమ సమాచారాలు మాకు ఉత్తరాలుద్వారా తెలుస్తూనేయున్నాయి. అది క్రొత్త అమావాస్య ముందగుటవల్ల నూకాలమ్మ పండుగని ఊరంతా సాటేరు. ఆ సాటింపు అయినతరువాత ఎవరూ ఊరుకదలి వెళ్ళరాదని, ఒక ఒకవేళ అత్యవసరంకొద్ది కదలి వెళ్ళి నా పండుగనాటికి అక్కడ వుండాలనేది పల్లెటూరి వాళ్ళతో మూఢనమ్మకంవుంది.


చిరకాల మన్నిక - అతి ప్రకాశవంతమైనది - నవీన పనితనము - చక్కని అమరిం.

# నోవెల్ వజ్రములు

నగలను అలంకరించుటకు.
విశిష్టతకు ప్రసిద్ధిచెందినది.
అన్ని విధములైన కలర్ కమలములూ
మావద్ద దొరుకును.




: తయారించువారు :

**NOVEL DIAMOND WORKS,**

**West Rani Street : : Tiruchirapalli-8**

ఆరోజు స్కూలు విడచిపెట్టి యింటికివచ్చాను, అమ్మా నాన్నా చెప్పరాని ఆనందంతో ఉన్నారు. ఓరేయి మూర్తీ అంటు నాన్న, ఓరేయి బాబు అంటు అమ్మా ఒకేసారి పిలిచి నీవు నాన్నవయ్యావురా అన్నారు.

లక్ష్మికి పురుడువచ్చియుంటుంది. అందుకే నాన్న వయ్యావురా అంటున్నారని అనుకొన్నాను మనసులో. పసుపు బొట్లతోవున్న ఓ ఉత్తరం చేతికిచ్చారు, ఉత్తరంలోఉన్న నాల్గుముక్కలూ గబగబా చదివేసి ఆడ పిల్లా అనేసరికి, ఆడపిల్లయితే ఏంరా! ఆడపిల్ల మన యింటి లక్ష్మి అంటు అమ్మ సమర్ధించింది. పిల్ల నక్షత్రం బాగులేదు. శాంతి చేసుకోవాలి అంటూ నక్షత్రాన్నిగురించి నాన్నగారు ఏకరవుపెట్టారు.

రాత్రంతా నా మనస్సు లక్ష్మిమీదేవుంది, పిల్ల ఎలా వుంటుంది. అమ్మపోలికా? నాన్న పోలికా? యిలా పరిపరి విధాల ఆలోచనలతో నిదురపోయాను. మర్నాడు శనివారం అవడంవల్ల స్కూలుకు శెలవు, ఆదివారం శెలవు. ఈ రెండు రోజుల సెలవుల్లో లక్ష్మిని, పిల్లను చూచి రావాలని మనసు వురకలువేసింది నేను శాస్త్ర కళ్ళెంవేయబోయాను మనసుకు. ఒరేయి రెండు రోజులు శెలవులు కలసివచ్చాయి, మరోరోజు ఈ చాన్సు నీకు రాదు, వచ్చిన కాలాన్ని వృధాచేయకని మనసు గట్టిగా ముందుకుతోసింది.

అంతే మర్నాడు లక్ష్మిని పిల్లనుచూచి రావడానికి ప్రయాణం నిర్ణయంచేసుకున్నాను, ఆమాట అమ్మా నాన్నతో చెప్పాను. వద్దు బాబు వద్దు. యీలాంటి టైములో ఇల్లు కదలకూడదు. పిల్లని చూడకూడదు అన్నారు. కాని చిన్నతనంనుంచి యిలాటివాటికి దూరంగా వుండడమేకథా నాధ్యేయం.

మా అత్తవారింటివద్దకూడా నా మాటకు ఎదురు చెప్పరు, రైలుదిగి నేరుగా ఇంటికి వెళ్ళాను. లక్ష్మి నా మాటకు ఎన్నడూ ఎదురుచెప్పలేదు. బరువు బాధ్యతలతో సంబంధంలేక పాప హాయిగా నిద్ర పోతోంది మంచంమీద. అప్పటికి ఆరురోజులు. లక్ష్మి! పాప అచ్చనీపోలికేసులూ? ఆత నా పోలి కెందుకవుతుంది. ఆ ముక్కు, చెవులు, సన్నానికి పొడుక్కు మూడుమూర్తులా మిమ్మల్నే వుణికి పుచ్చు

Tel.: Export Phone: 21443
ఏనుగు బ్రాండ్
CARNATAKA KNITTING COMPANY
INDIA
CKC
"సి. కె. సి." బనియన్లు
ధరించుటకు హాయినిచ్చును.
అన్ని చోట్ల దొరుకును.
: తయారించువారు :
The Carnataka Knitting Co.
Post Box No. 252
TIRUPUR-638602.

కుంది అంది లక్ష్మి. ఇలామాటలతోను బంధువులందరి తోను ఆరాత్రి హాయిగా గడచిపోయింది.

మర్నాడు భోజనంచేసి మెయిలుకు బయలుదేరాను. నేను దిగే స్టేషను ఇంకా ఫర్లాంగు దూరంవుంది. మావూరు వెళ్ళవలసిన బస్సు రైలు గేటువద్ద మా మెయిల్ గురించి ఆగిపోయింది. ఆ బస్సు ఎక్కితే చీకటిపడేలోపున ఇంటికి చేరవచ్చు. ట్రైనుదిగి అర్ధ ఫర్లాంగు పోతే మా బస్సు. ట్రైను దిగకుండా అయితే ట్రైనుదిగి అర్ధ త్రోవనువస్తే బస్సును సులువుగా అందుకోవచ్చు. ట్రైన్ ప్లాట్ ఫారం చేరింది. మెయిల్ కావడంవల్ల ఇంకా మెల్లగా నడుస్తూనేయుంది. అవతల బస్సు పోతుందనే ఆతుర్ధాతో పెట్టి పూచపట్టుకొని ప్లాటుఫారం మీదకు కాలుచాచాను. కాలికి ప్లాట్ ఫారం తగిలిందనే దీమాతో రెండో కాలు ప్లాట్ ఫారంమీదకు పెట్టి పట్టుకొన్న ఊచను వదలేశాను. సరిగా నాకాలు అరటిపండు తొక్కమీదపడ్డంతో ప్లాటుపారంమీద పడిపోయాను.

మళ్ళీ నాకు తెలివివచ్చేసరికి కాలు, చేయి తీసేసిన ఈ జీవచ్ఛవం ఆస్పిటలు బెడ్డుమీదవుంది. తరువాత తెలిసింది, నేను ప్లాట్ ఫారంమీద పడిపోగానే నా ప్రక్క పెట్టె తాలూకు ఫుట్ బోర్డు నన్ను లోపనికి లాగేసిందట. ట్రైను చక్రాలక్రిందపడి నా కాలు, చేయి పోయాయని అమ్మా, నాన్న కుమిలికుమిలి ఒకరితరువాత ఒకరు కన్నుమూసారు. ఆ పల్లెటూరులో యీ కుంటి బ్రతుకుతో బ్రతకడం కష్టమని మెల్లగా యీ పట్నం చేరుకున్నాను. నోటిమంచితో ఇన్ని ప్రైవేట్ చెప్పుకొని జీవితం వెళ్ళబుచ్చుతున్నానురా శంకరం అంటూ పెళ్ళుబికివచ్చే దుఃఖాన్ని పెదాలదగ్గరే ఆపేసి కథ ముగించాడు మూర్తి.

♦ ♦ ♦

ఇంటర్వ్యూ చక్కగానే జరిగింది. అమ్మ శకునం వల్లో ఆ ఏడుకొండలవాని ముడుపువల్లో సెలక్టయి పోయాను మూర్తి, వారం పదిరోజుల్లో పోస్టింగు ఆర్డర్సు కూడా వచ్చేస్తాయి. పోనీ నాయనా వచ్చినపనిని దిగ్విజయంచేసుకున్నావు అంటూ ఆశీర్వదించింది వదిన.

తను బజారునుంచి తెచ్చిన బిస్కట్లు, చాక్లెట్లు పిల్లకందరికిచ్చి వేరే ఒక పొట్లాన్ని బేబీకి ప్రత్యేకంగా ఇచ్చాడు శంకరం. గబగబ పొట్లం విప్పింది. జిగ జిగ మెరసిపోతున్న రెండు రిబ్బనులనుచూసి ఎంతగానో మురిసిపోతూ అమ్మా, అమ్మా బాబయ్యగారు ఎంత మంచి రిబ్బనులు నాకు తెచ్చారో చూడమ్మా అంటూ పరుగెత్తింది బేబి.

ఎందుకు శంకరం ఇప్పుడు ఇవన్నీను. ఏమున్నాయండి వదినగారు అన్నీ ఇన్నీ అంటారు పిల్లలు కదా? రెండు జడలకు రిబ్బనులువేసుకుని మా బాబయ్యగారు తెచ్చారోయ్ అంటూ పరుగెత్తింది వీధుల్లోకి బేబి. అంతాఇంతా గాని సంబరపడసాగింది.

వీధిలో రిక్షావచ్చి ఆగింది. అన్నయ్య మరి వస్తానురా వదినా వెళ్ళివస్తాను. బాబయ్యగారు నన్ను ఊరికి ఎప్పుడు తీసుకువెడతారండి అంది బేబి. మళ్ళీవచ్చి అమ్మను, నాన్నను, నిన్ను, పెద్ద తమ్ముడిని, చిన్న తమ్ముడను తప్పక పంపక్క తీసుకు వెడతానమ్మా. బరువెక్కిన గుండెతో రిక్షాదగ్గరకు వెళ్ళాడు. ఇంటిలోని అంతమంది వీధిలోకి వచ్చారు టాటా అంటున్నట్లుగా చంటి వాడి చేతిలోని అయిదు రూపాయల కాగితం గాలికి రెపరెపలాడింది. శంకరం ఎక్కిన రిక్షా కదలి పోయింది.

చంద్రుడిని కప్పిన మబ్బులా సందు మలుపు రిక్షాను కనబడకుండా చేసింది. వున్నది రెండురోజులైనా ఎన్నాళ్ళనుంచో కలసివున్న బంధువు దూరమవుతు న్నట్లుగా ఎంతో బాధపడింది. బరువైన గుండెలతో పిల్లల్ని తీసుకు ఇంటిలోకి నడచింది లక్ష్మి.

★

